# తక్షణ ప్రవేశాలకు అవకాశం

**మునగాల న్యూస్‌టుడే:** సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాములలోని తెలంగాణ గురుకుల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ఖాళీ సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుక్క సునీల తెలిపారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అర్హులైన విద్యార్థినులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎస్టీకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, వారు అందుబాటులో లేకుంటే మిగిలిన కులాలకు చెందిన అవకాశం కల్పిస్తామని వివరించారు. దరఖాస్తు, ధ్రువీకరణ పత్రాల నకళ్లను జతచేసి, కళాశాలలో ఈనెల 23, 24 తేదీల్లో అందజేయాలన్నారు.